# వేములవాడ మున్సిపల్ పరిధిలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన కోనాయిపల్లి లో ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వేములవాడ మండల అధ్యక్షుడు చింతలకోటి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, తెలుగుదేశం పార్టీ పునరుద్ధరణ, అభివృద్ధి లక్ష్యాల గురించి చింతలకోటి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29వ తేదీన నందమూరి తారక రామారావు ప్రముఖ తెలుగు చలనచిత్ర నటునిచే స్థాపించబడిందని, తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించడం, తెలుగు ప్రజల హక్కులను కాపాడడం, రాష్ట్రాన్ని అభివృద్ధిని చేయడం వంటి మహత్తర లక్ష్యాలతో ముందుకు సాగింది అన్నారు.

1982 కంటే ముందు ఏకపక్ష పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఒక బలమైన ప్రాంతీయ పార్టీ అవసరమని భావించి, నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆయన పేర్కొన్నారు. ఈ పార్టీ ద్వారా తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని మరింత పెంచడానికి, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మార్గం ఏర్పాటుకు, ప్రజా సంక్షేమానికి, పెద్దపీట వేసిందని అన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి రైతు సంక్షేమం, విద్యా రంగం అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి అవకాశాల పెంపు, పరిశ్రమల అభివృద్ధి, మహిళల భద్రత, ప్రజా సంక్షేమం, బడుగు, బలహీనవర్గాలకు ఒక్క రూపాయికె కిలో బియ్యం పథకం, పటేల్, పట్వారి వ్యవస్థ రద్దు, ప్రజల వద్దకే పాలన అనే కొత్త నినాదంతో మండలాల ఏర్పాటు అమలు జరిగాయని ఆయన గుర్తు చేశారు.

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీని విజయపథంలో నడిపిస్తూ, అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, ప్రజల హక్కులను రక్షించే దిశగా పనిచేస్తున్నారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని పునరుద్ధరించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, తెలుగు ప్రజల భవిష్యత్తు, అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వేములవాడ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాణి విద్యాలయంలో ముందస్తు ఉగాది వేడుకలు.

## రంజాన్ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేలా కార్యక్రమం.

## సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించడానికి ముందస్తు వేడుకలు.

## వాణి విద్యాలయం కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి.







**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలుగు ప్రజల నూతన సంవత్సరాది ఉగాది పండుగ విశిష్టతను, అలాగే ముస్లిం సోదరుల రంజాన్ పండుగ విశిష్టతలను విద్యార్థులకు తెలియజేసి ఒకరి మతాలను మరొకరు గౌరవించేలా వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయంలో నిర్వహించిన ముందస్తు ఉగాది మరియు రంజాన్ వేడుకలు విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. ఇరు మతాల పండుగల విశిష్టతలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని వాణి విద్యాలయం కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, శ్రీ విశ్వ వసునామ సంవత్సర ఉగాది వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేసిన ఉగాది పచ్చడి విద్యార్థులకు పంచిపెట్టారు. తదనంతరం ముస్లిం విద్యార్థులచే హిందూ, ముస్లిం విద్యార్థుల మధ్య సోదర, సోదరి భావాన్ని పెంపొందించాలని రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బత్తిని రాము పవిత్ర రంజాన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా హిందూ, ముస్లింలు కలిసిమెలిసి ఉంటారని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు అలైబలై తీసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్, ప్రిన్సిపాల్ బత్తిని రాము, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశంలో మద్యపానం సేవించడం చట్టరీత్యా నేరం

## -మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.శశిధర్ రెడ్డి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 29:**బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం చట్టారీత్యా నేరమని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు, మందమర్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం వంటి కార్యకలాపాల పైన కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. శనివారం మందమర్రి సర్కిల్ కార్యాలయం ఆవరణలో మందమర్రి, కాసిపేట, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గత వారం రోజులలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ కేసులు కాబడిన 42 మందికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మందమర్రి సర్కిల్ పరిధిలో గత కొంతకాలంగా డ్రంక్ అండ్ డ్రైవ్, మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వ్యక్తులను గుర్తించి, వారి పైన చట్టరీత్యా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు, కేసులు నమోదు చేయడమే కాకుండా అటువంటి వ్యక్తులలో మార్పులు తీసుకురావడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, మద్యం తాగి వాహనం నడిపితే, డ్రైవర్ నియంత్రణ కోల్పోవచ్చు, తద్వారా ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం లేదా తీవ్రమైన గాయాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఇకమీదట ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగిస్తూ ఇలాంటి వ్యక్తులలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తూ, మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తుల పైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనట్లు సిఐ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాశిపేట ఎస్సై ప్రవీణ్, మందమర్రి ఎస్సై రాజశేఖర్, మందమర్రి అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ఇఫ్తార్ విందు ప్రతీకగా నిలుస్తాయి. ప్రభుత్వ విప్ ఆది.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక గా నిలుస్తాయని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం రోజున వేములవాడ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమండపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు, ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కానుకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో ఉగాది వేడుకలు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 29**(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/గుమ్మడిదల:విశ్వావసు నూతన తెలుగు సంవత్సరం ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కానుకుంటలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మామిడాకులతో పాఠశాల ఆవరణ అలంకరించారు,ప్రధానోపాధ్యాయులు నీరజ నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ విద్యార్థులచే షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి తయారు చేయించి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసిరెడ్డి, పెంచలయ్య, ప్రభాకర్ రెడ్డి సుజాత శివకుమార్ లక్ష్మణ చారి,అప్పి రెడ్డి ఈశ్వర్,సువర్చల, రజనీకుమారి, రాజేశ్వరి, చిత్ర ప్రియ, జ్యోతి, రత్న తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు అనంతరం పాఠశాలలో పనిచేసే పరస్పర బదిలీలో భాగంగా బదిలీ పొందిన లక్ష్మణ చారి కి విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన పిడి బాలరాజ్





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 29 (ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల ఎస్,ఇటిక్యాల గ్రామ శివారులోజరుగుతున్నటువంటి ఉపాధి హామీ పనులను ఈరోజు డి,ఆర్,డి ఏ,ప్రాజెక్ట్ డైరెక్టర్, బాలరాజ్, ఆకస్మిక తనిఖీ చేసి ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించి, కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఎండాకాలం దృష్ట్యా మీరు (కూలీలు) ఉదయం 7:30 నుండి 8:00 గం,లోపు ఉపాధి హామీ పనులకు వచ్చి ఉదయం 11 గంటల లోపు తమ ఇళ్లకు వెళ్లిపోవాలని, సూచించారు, పనులుబాగజరుగుతున్నాయని,అయన సంతృప్తి వ్యక్తం చేశారు వచ్చేవారం కూడా ఇక్కడే పని చేసుకొని ఈ రోడ్డును మరింత ఎత్తుగా చేయాలని తెలిపారు, దానికి కూలీలు, సార్ ఇక్కడ ఇది బాగానే ఉంది కానీ ఊరు వెనుక ఉన్నటువంటి సాకలోని వాగుకు ఉన్న 180,మంది మా దళితుల భూములకు వెళ్లాలంటే, దారి లేక, ఒకరి చేనులో నుంచి ఒకరు వెళ్తున్నామని, దానివల్ల పత్తి పంట వేసుకున్నప్పుడు రైతులం చాల ఇబ్బందులకు గురై అవస్థలు పడుతన్నామని,గత సం,, రైతులం అందరం కలిసి ఈ ఉపాధి హామీ పనులతో ఇటిక్యాల, ముదిమాణిక్యం, మధ్యన జన్నర్ వాగు నుంచి కొండోని గడ్డ వరకు, రైతుల చేనుల వద్దకు వెళ్లడానికి మాకు దారి లేదని, అప్పటి ఎంపీడీవో కు , దాదాపు 150 మందిని రైతులము వ్రాతపూర్వకంగా ఎంపీడీవో కు వినతిపత్రం ఇస్తే అప్పటి ఎంపీడీవో వెంటనే ఏపీఓ సంతోష్ ను, పంపించి వివరాలు సేకరించాలని కోరడంతో ఆయన స్థలానికి చేరుకొని అక్కడున్నటువంటి పరిసరాలు పరిశీలించి జన్నేరు వాగు పక్కన ఉన్నటువంటి కట్టపై నుంచి ముళ్ళ పొదలన్ని కొట్టేసి దారి చేసుకోవచ్చని తెలపడంతో, అప్పటి ఎంపీడీవో, ఈజీఎస్ కింద 11 లక్షల 35 వేల రూపాయలు మంజూరు చేసింది, అయితే ఆ వాగు పక్కనే ఉన్నటువంటి కలాలి సురేందర్ గౌడ్, ఒక భూస్వామి, అలాగే ఆయన కళ్ళు వ్యాపారి, మేము చేనులకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని కాబట్టి ఈ వాగు కట్ట పైనుంచి దారి చేసుకుంటామంటే అది నా పట్ల భూమి నా పట్టా భూముల నుంచి ఎందుకు నేను దారి తీయనిస్తా అవసరమైతే బ్రిడ్జి శాంక్షన్ చేసుకోండి అని పొగరుబోతు మాటలు మాట్లాడుతూ హేళన చేస్తున్నాడు, దీని విషయమై ఈరోజు( డిఆర్ డి ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ బాలరాజు ఉపాధి హామీ కూలీలను విచారించగా, ఆయన కూలీల నుంచి పూర్తి వివరణ తెలుసుకొని వెంటనే పుల్కల్ ఎమ్మార్వో కు ఫోన్ చేసి, ఇక్కడ ఇటిక్యాల శివారులో ఉన్నటువంటి అప్పటి అందోల్ చెరువులోకి వెళ్లేటటువంటి కాలువ, కాలువ ఒక పక్క నుంచి తీస్తామంటే అక్కడ కాల్వ పక్కన మొదటి బిట్టులో ఉన్నటువంటి, కలాలి సురేందర్ గౌడ్, రాజకీయవేత్త, కళ్ళు వ్యాపారి, తనకున్న అంగ బలం అర్థబలంతో ఉపాధి ఆమీ కూలీలము దళితులము ఎంత వేడుకొన్న ఇది నా పట్టా భూమి పట్ట భూమి లోనుంచి త్రోవ ఎట్లా

తీస్తారని గర్వంగా మాట్లాడుతున్నాడు ఈ విషయమై ఈరోజు ఉపాధి పనులను పర్యవేక్షించడానికి వచ్చిన డిఆర్డిఏ పీడి బాలరాజుకు సాకలోని వాగుకు ఉన్నటువంటి దళితులు కూలీలు రైతులు ఆయనకు విన్నవించగా, వెంటనే ఆయన స్పందించి పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణకు, అప్పుడే ఫోన్లో మాట్లాడి సర్వేయర్ ను పంపించి ఆ కాలువ సర్వే చేయండి అని, తెలియజేయడం జరిగింది దానికి తాసిల్దారు వెంటనే స్పందించి , మూడు రోజుల్లో సర్వేయర్ ను పంపించి సర్వే చేయిస్తానని అన్నారు అది సింగూరి కెనాల్ కాల్వ రాకముందు, అందోల్ చెరువులోనికి నీరు వెళ్లడానికి కొంత ప్రభుత్వ భూములలో నుంచి అప్పటి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్ళు, అందోల్ చెరువులోకి నీరు వెళ్లడానికి కాలువలు తీశారని, తెలిపారు, దానికి పీడీ బాలరాజు, వెంటనే సర్వేయర్ని పంపించి సర్వే చేయించి వీరి భూములకు దారి చూపించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు (ఈసీ) మహేశ్వర్ రెడ్డి, అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్( ఏపీవో ) సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి, అరవింద్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు..

## పౌర హక్కుల అవగాహన సదస్సు

### సిరిపురం వసతి గృహ సంక్షేమ అధికారి తుల్జారామ్ గౌడ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి(ప్రజాబలం మార్చి 29)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంప్రతి ఒక్కరికి సమాజంలో చదువుతోనే గుర్తింపు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకోవడానికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని చిన్న పిల్లలను పనిలో పెట్టకూడదని వారికి బడికి పంపించాలని సిరిపురం వసతి గృహ సంక్షేమ అధికారి జి తుల్జారాం గౌడ్ అన్నారు ,పౌరహా కుల అవగాహన పురస్కరించుకొని శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని మొగిలిగుండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు ఆర్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ పౌరులు తమ హక్కుల తో పాటు బాధ్యతలను గుర్తించాలని గ్రామంలో కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని చిన్నతనంలో బాలికులకు వివాహాలు చేయరాదని ఆయన అన్నారు ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి అనిత నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లో కి కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 29 :** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ సూచనల మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు డిసిసి అధ్యక్షురాలు సురేఖ అమ్మ ఆదేశానుసారం.ఎమ్మెల్యే నివాసంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం కోసం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఏప్రిల్ 2వ తేదీ నుండి మంచిర్యాల పట్టణంలో ఉన్న ప్రతి వార్డు లో పాదయాత్ర నిర్వహించి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు.

## కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

### సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన ఎల్లారం ముత్తయ్య ప్రమాదవశాత్తు మృతి చెందగా బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరపున రెండు లక్షల చెక్కును సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ చేతుల మీదుగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు,దేశంలో ఎక్కడ లేని విధంగా పార్టీ సభ్యత్వం కలిగిన బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల సహాయం అందిస్తూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్పష్టం చేశారు,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించారన్నారు,కేసీఆర్, కేసీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గార్లకు బాధిత కుటుంబా సభ్యులు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విటల్, పిఎసిఎస్ చైర్మన్ రాజు, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, అనంతసాగర్ మాజీ సర్పంచ్ ఇంద్రారెడ్డి , మాజీ ఉపసర్పంచ్ రఘునాథ్ రెడ్డి, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎండి జలీల్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, ఎర్రోళ్ల చిన్న, తదితరులు పాల్గొన్నారు

## ఖురాన్ పఠనం పూర్తి చేసినవారికి ఘనంగా సన్మానం



**జహీరాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 29(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/జహీరాబాద్ పట్టణ కేంద్రంలో గల భారత్ నగర్ ( తమ్మడ్ పల్లి )లో గత 26 రోజులుగా రంజాన్ మాసం ప్రారంభ మైన నాటి నుంచి శుక్రవారం రాత్రి వరకు కాలనీ పరిధిలోని వార్డులో మజీద్ లో పవిత్ర రంజాన్ మాసాన్ని ఘనంగా పురస్కరించుకోవడమే కాకుండా ప్రతిరోజు అనంతరం ఈషా నమాజ్ రోజుకు ఒక పర పఠనం చేసి ఖురాన్ పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్ అహ్మద్ (కేకే ) ఆధ్వర్యంలో మస్జిద్ ఇమామ్, మౌలానాలకు శాలువా పూలమాలవు కప్పి ఘనంగా సత్కరించారు. భారత్ నగర్ కాలనీకి ఎన్నో సేవలు అందించి కాలనీ వాసుల కష్టసుఖాలు అందు బాటులో ఉండి సేవలందించిన ఘనత మహమ్మద్ ఖదీర్ అహ్మద్. మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇమామ్ అంకితభావంతో రోజువారి ఖురాన్ పట్టణంలో చేసే ముస్లింలకు ముక్తి వైపు నడిపించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భారత్ నగర్ కాలనీ వాసుల యోగక్షేమాలు గురించి దేవుడితో నిరంతరం ప్రార్థన చేయాలని కోరారు.

## రంజాన్ ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక

### మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 29 ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం సాయంత్రం,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రంజాన్ ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు, జోగిపేట స్థానిక శ్రీరామ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు, సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు, ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, రంజాన్ మాస విశిష్టతను కొని యాడారు, అన్ని మతాలు చెప్పేది ఒక్కటే అని మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆర్ డి ఓ పాండు, తహసిల్దార్ విష్ణు సాగర్, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు మీర్ గోరి ఆలీ ముస్లిం మైనార్టీ సోదరులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు....

## రైతుల రుణమాఫీ వెంటనే చేయాలి

### బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వలన ఇబ్బందులు పడుతున్న రైతులు

### సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా వినతి పత్రం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రుణమాఫీ వెంటనే చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి, రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు.శనివారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద రైతు సంగం ఆధ్వర్యంలో ధర్నా చేసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతు 2 లక్షలలోపు రుణమాఫీ వెంటనే చేయాలని ప్రభుత్వంను కోరారు.పెట్టుబడి దారులకు లక్షల కోట్లు మాఫీ చేస్తున్న బ్యాంక్ లు రైతులకు ఎందుకు మాపి చేయటం లేదని అన్నారు.దేశానికి అన్నం పెడుతున్న రైతులను ప్రభుత్వం విస్మరిస్తున్నదని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో మంజీరా గ్రామీణ బ్యాంక్ పరిధిలో సుమారు 1000 పైగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కానీ ఇప్పటి వరకు బ్యాంక్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదన్నారు. కలెక్టర్ గారు తక్షణమే చర్య తీసుకొని రైతులకు రుణమాఫీ ఇప్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షలు రుణమాఫీ చేయాలని అన్నారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రైతు సంగం జిల్లా అధ్యక్షులు రాజయ్య, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి,విష్ణువర్ధన్ గౌడ్, రామచంద్రయ్య, నాగరాజు,దినేష్ గౌడ్, పోశయ్య,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, విట్టల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గీత పౌల్ట్రీ ఫామ్ పై చర్యలు తీసుకోవాలి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 29 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: అందోల్ మండలం అల్మాయిపేట గ్రామ శివారులో, సర్వే నంబర్513, ఎఫ్ టి ఎల్, పరిధిలో ఉన్న, స్థలంలో గీత పౌల్ట్రీపరిశ్రమనునిర్మించడం జరిగిందని, ఈ విషయంపై స్థానిక తహసిల్దార్, ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చిన, వారు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, కావున అట్టి పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని, దళిత సంఘాల నాయకులు, మొగులయ్య తెలిపారు, శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు అధికారులు వెంటనే స్పందించి ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న గీత పౌల్ట్రీ ఫామ్ పై షెడ్యూల్ తీసుకోవాలని కోరారు..

## ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు.. ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజబలం)మార్చ్ 29 :** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మీరు అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి కావాలని జీవితంలో ఎదురైన కష్టాలను ఎదురుకొని ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఉగాది పచ్చడిలో లాగే తీపి,పులుపు, చేదు, వగరులాగా జీవితం సమ్మిళితమైందని కష్టాలు వచ్చాయని కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే మార్గం ఖచ్చితంగా ఉండే ఉంటుందని.. దానిని అన్వేషించి ముందుకు సాగాలని అందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

